

## కుంభం

ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

**ఆదాయం: 11 వ్యయం: 5**

**రాజపూజ్యం: 5 అవమానం: 6**

**చైత్రం:** ఆటంకాలు ఎదురైనా ప్రారంభించిన పనులు పూర్తిచేస్తారు. వృథా ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సౌఖ్యం ఉంటుంది. ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురైనా తెలివిగా వాటిని అధిగమిస్తారు.

**వైశాఖం:** ఉద్యోగంలో సంతృప్తి ఉంటుంది. కానీ, రాబడికి మించి ఖర్చులు ఉండటంతో ఆందోళన చెందుతారు. ఉద్యోగ ప్రయత్నాలు సఫలం అవుతాయి. అధికారుల అండదండలు లభిస్తాయి.

**జ్యేష్ఠం:** ప్రయత్నపూర్వకంగా పనులు చక్కబెడతారు. వివాదాలకు దూరంగా ఉండటం అవసరం. సరదాలకు ఎక్కువగా వెచ్చిస్తారు. కుటుంబసభ్యులతో సంతోషంగా గడుపుతారు. ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషిస్తారు. శుభకార్య ప్రయత్నాలు ముందుకుసాగుతాయి.

**ఆషాఢం:** రావలసిన డబ్బు చేతికి అందుతుంది. శుభకార్యాల్లో పాల్గొంటారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. గురుభక్తి పెరుగుతుంది. ఆస్తి తగాదాలు కొంతవరకు పరిష్కారం అవుతాయి. వ్యాపార విస్తరణ ఆలోచన కొంత కాలం వాయిదా వేయండి.

**అధిక-నిజ శ్రావణం:** భూ వివాదాలు పరిష్కారం అవుతాయి. పిల్లల చదువు, వివాహం, ఉద్యోగ విషయాల్లో అనుకూలత ఏర్పడుతుంది. ప్రయాణాలు అనుకూలిస్తాయి. విద్యార్థులకు మంచి సమయం.

**భాద్రపదం:** రావలసిన డబ్బు ఆలస్యంగా చేతికి అందుతుంది. ఫలితంగా చేయవలసిన ముఖ్యమైన పనులు వాయిదా వేయాల్సి రావచ్చు. అనవసరమైన ఖర్చులు ముందుకు వస్తాయి. సహోద్యోగులతో సఖ్యత అవసరం. మానసిక ఒత్తిళ్లు ఉంటాయి.

**ఆశ్వయుజం:** కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. భార్యా పిల్లలతో సంతోషంగా గడుపుతారు. ఉద్యోగంలో అనుకున్నవి సాధిస్తారు. వ్యాపారం లాభసాటిగా సాగుతుంది. విద్యార్థులకు ఏకాగ్రత అవసరం.

**కార్తికం:** మంచి ఆలోచనలు స్ఫురిస్తాయి. వాటిని సమయానుకూలంగా అమలు చేయడం అవసరం. వ్యాపారం సంతృప్తిగా ఉంటుంది. భాగస్వాములతో కొన్ని ఇబ్బందులు రావచ్చును. ఉద్యోగులు అధికారులతో స్నేహంగా ఉండాలి.

**మార్గశిరం:** ప్రారంభించిన పనులను అనుకున్న సమయంలో పూర్తిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. శుభకార్యాల విషయంలో నలుగురి సహకారం లభిస్తుంది. పిల్లలు చదువులో రాణిస్తారు. గౌరవ మర్యాదలు పొందుతారు.

**పుష్యం:** ప్రారంభించిన పనులను శ్రద్ధతో, జాగ్రత్తగా పూర్తిచేస్తారు. రావలసిన డబ్బు అందుతుంది. శుభకార్యాలకు ఖర్చు చేస్తారు. ప్రయాణాలు కలిసివస్తాయి. ఆదాయం పెరుగుతుంది. అయితే, కొత్త పనులను కొంత కాలం వాయిదా వేసుకోవడం మంచిది.

**మాఘం:** సంఘంలో మంచి వ్యక్తుల సహాయ సహకారాలు లభిస్తాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ఇంట్లోకి కొత్త వస్తువులను కొనుగోలు చేస్తారు. విందులు, వినోదాలలో పాల్గొంటారు. భూలావాదేవీలో ఇబ్బందులు ఏర్పడవచ్చు.

**ఫాల్గుణం:** ఉద్యోగులకు అధికారుల నుంచి విమర్శలు ఎదురవ్వొచ్చు. అనవసరమైన ఖర్చులు ముందుకువస్తాయి. విద్యార్థులకు ఏకాగ్రత, పట్టుదల అవసరం. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. రుణబాధలు కొంత వరకు తీరుతాయి.

*** గురువు, శని, రాహు, కేతు గ్రహాల ప్రీత్యర్థం జప, క్షీర తర్పణ, హోమ, దానాదులు చేయండి. ఆంజనేయస్వామి ఆరాధన వల్ల ఏల్నాటి శని ప్రభావం నుంచి బయటపడొచ్చు. శక్తిమేరకు బీదసాదలకు దానధర్మాలు చేయండి. దుర్గాదేవి ఆరాధన వల్ల రాహువు అనుగ్రహం సిద్ధిస్తుంది.**



## మీనం

పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

**ఆదాయం: 8 వ్యయం: 11**

**రాజపూజ్యం: 1 అవమానం: 2**

**చైత్రం:** ఆర్థిక పరిస్థితి పురోగతిలో ఉంటుంది. ప్రారంభించిన పనులు అనుకూలంగా పూర్తవుతాయి. స్నేహితులు, బంధువులతో విభేదాలు ఏర్పడవచ్చు. వాహనాల మూలంగా ఇబ్బందులు రావచ్చును. సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వైశాఖం:** మంచివారితో పరిచయాలు ఏర్పడతాయి. తద్వారా పనులు నెరవేరుతాయి. భార్యా పిల్లలతో సంతృప్తిగా ఉంటారు. వృత్తిలో అనుకూలత. ఉద్యోగ ప్రయత్నాలు కలిసివస్తాయి. స్థిర, చరాస్తుల మూలంగా ఆదాయం పెరుగుతుంది.

**జ్యేష్ఠం:** సమయానుకూల నిర్ణయాలను తీసుకొని సత్ఫలితాలు పొందుతారు. పిల్లల చదువు విషయంలో కలిసి వస్తుంది. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ముందుకు సాగుతాయి. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది.

**ఆషాఢం:** వృత్తిలో పనివారి సహకారం లభిస్తుంది. వ్యాపారం లాభదాయకంగా ఉంటుంది. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. రుణాలు తీరుస్తారు. ఆదాయం మెరగవుతుంది. వ్యాపార లావాదేవీలు జాగ్రత్తగా నిర్వహించడం అవసరం.

**అధిక-నిజ శ్రావణం:** శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంతో సంతోషంగా గడుపుతారు. పెద్దల సహకారం లభిస్తుంది. అనవసరమైన ఖర్చులు ముందుకు రావడంతో కొన్ని పనులు వాయిదా వేస్తారు.

**భాద్రపదం:** అనవసరమైన విషయాలలో తల దూర్చడంతో వివాదాలలో చిక్కుకుంటారు. ఆదాయం స్థిరంగా ఉన్నా.. ఖర్చులు అనూహ్యంగా పెరగడం వల్ల సర్దుబాటు తప్పదు. వాహనాల మూలంగా ఖర్చులు. అనవసరమైన ప్రయాణాలతో అలసట కలుగుతుంది.

**ఆశ్వయుజం:** ప్రారంభించిన పనులను శ్రమతో పూర్తిచేస్తారు. అనాలోచిత పెట్టుబడుల మూలంగా ఇబ్బందులు ఎదురవుతాయి. సంయమనం అవసరం. సహోద్యోగులతో మనస్పర్థలు తలెత్తవచ్చు. భూములు, వాహనాల మూలంగా ఖర్చులు పెరుగుతాయి.

**కార్తికం:** అధికారులతో సఖ్యత పెరుగుతుంది. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. పనులను జాగ్రత్తగా పూర్తిచేస్తారు. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. పిల్లల చదువు, ఉద్యోగం, వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మార్గశిరం:** ఆస్తి తగాదాలు పరిష్కారం అవుతాయి. వివాహాది శుభకార్యాలు చేస్తారు. ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు. దేవతా, గురు భక్తి పెరుగుతుంది. ఆరోగ్యంతో సంతోషంగా ఉంటారు.

**పుష్యం:** ప్రారంభించిన పనులు అనుకున్న సమయంలో పూర్తవుతాయి. ఆదాయం పెరుగుతుంది. కొత్త పనులు చేసే ఆలోచనలో ఉంటారు. ఇంట్లోకి కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడటంతో నలుగురికి సాయపడే పనులను చేపడతారు.

**మాఘం:** ఆలోచనలను సమయానుకూలంగా ఆచరణలో పెడతారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. గౌరవ మర్యాదలు పెరుగుతాయి. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. పిల్లలు చదువులో రాణిస్తారు. మంచి స్థాయిలో నిలుస్తారు.

**ఫాల్గుణం:** పనులు కొంత ఆలస్యంతో పూర్తవుతాయి. రావలసిన డబ్బు సమయానికి చేతికి అందుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు చేస్తారు. వివాదాల్లోకి వెళ్లకుండా పనిపై మనసు నిలపడం అవసరం.

*** గురువు, శని, రాహు, కేతు గ్రహాల ప్రీత్యర్థం జప, క్షీర తర్పణ, హోమ, దానాదులు చేయండి. ఆంజనేయస్వామి ఆరాధన వల్ల ఏల్నాటి శని ప్రభావం నుంచి బయటపడొచ్చు. శక్తిమేరకు బీదసాదలకు దానధర్మాలు చేయండి. గురువు అనుగ్రహం కోసం శివారాధన చేసుకోండి.**